# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 03 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 180 | పేజీలు 09 | వెల : 6/-


## సింగరేణి సిఎండి శ్రీధర్ బదిలీ

**సిఎండిగా బలరామ్ నాయక్‌కు బాధ్యతలు**

**జిఎడిలో రిపోర్టు చేయాలని శ్రీధర్‌కు సిఎస్ ఆదేశం**

**డిప్యూటేషన్ గడువు ముగియడంతో రిలీవ్ చేసిన ప్రభుత్వం**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తొమ్మిదేళ్ళుగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీధర్‌ను రాష్ట్ర ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఈ మేరకు సిఎస్ ఉత్తర్వులు జారీచేశారు. జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. మరోవైపు సింగరేణి నూతన సిఎండిగా ఐఆర్ఎస్ అధికారి, సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎన్.బలరామ్‌కు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బలరామ్ మంగళవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు మిగతా 9లో..



**కేసీఆర్ ప్రభుత్వ అతిపెద్ద స్కాం కాళేశ్వరం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటి కాదని నిరూపించుకోవాలి**

**ఎంఐఎం మధ్యవర్తిత్వంలో తాజా, మాజీ సీఎంల లోపాయికారి ఒప్పందం : కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి**

## దమ్ముంటే సీబీఐ విచారణ చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పీఎస్ఎల్వీ-సీ58ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. 2024 గగన్‌యాన్ సంవత్సరంగా నిలవబోతున్నదని ఆకాంక్షించారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అతిపెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్టు అని అరోపించారు. తాము అధికారంలోకి వస్తే ఆ ప్రాజెక్టుపై విచారణ చేయిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడెందుకు చప్పుడు చేయడం లేదని ప్రశ్నించారు. చిత్తశుద్ధితో సీబీఐ విచారణ చేయించి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటి కాదని నిరూపించుకోవాలని సూచించారు. తుమ్మితే ఊడిపోయేలా కాంగ్రెస్ ప్రభుత్వముందనీ, అందుకే బీఆర్ఎస్‌కు మేలు చేసేలా ఆ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శించారు. రెండు పార్టీల మధ్య విభేదాలొద్దనే ఎంఐఎం మధ్యవర్తిత్వంతో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాళేశ్వరం ద్వారా గోదాట్లో కలిపిందని విమర్శించారు.

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆధ్వర్యంలో హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీ మేడిగడ్డ బ్యారేజీ ఫిల్లర్లు కుంగిన ఘటనపై విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపిందన్నారు. 20 అంశాలపై ఆ కమిటీ వివరాలను అడిగితే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 11 అంశాలపైనే అరకొర సమాధానాలిచ్చిందని విమర్శించారు. అవినీతితో విడదీయరాని బంధమున్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ స్కామ్‌ల పట్ల సానుభూతి చూపుతున్నదని ఆరోపించారు. సీబీఐ ఎంక్వైరీ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరితే 48 గంటల్లో దర్యాప్తును ప్రారంభిస్తుందని హామీనిచ్చారు.

## కాంగ్రెస్‌లో వైఎస్ఆర్‌టిపి విలీనం..



**4న కాంగ్రెస్ పార్టీలో చేరాలని షర్మిలకు మల్లికార్జున ఖర్గే ఆహ్వానం**

**నేడు ఢిల్లీకి పయనం**

**రెండ్రోజుల్లో అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతానని షర్మిల వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీలో వై.ఎస్. షర్మిల చేరనున్నారు. వై.ఎస్. షర్మిల తన పార్టీ వైఎస్ఆర్‌టిపిని ఈ నెల 4వ తేదీన కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌టిపి ముఖ్యనేతలతో వై.ఎస్ షర్మిల మంగళవారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్‌టిపి నేతలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉందని పార్టీ నేతలకు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పదవిని వైఎస్ షర్మిలకు కాంగ్రెస్ నాయకత్వం కట్టబెట్టే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నామినేటేడ్ పదవులను భర్తీ చేయనుంది. అయితే నామినేటేడ్ పదవుల్లో కూడ వై.ఎస్ షర్మిల అనుచరులకు దక్కే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ విషయాలపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వై.ఎస్.షర్మిలకు సమాచారం పంపారు. ఈ నెల 4వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరాలని వై.ఎస్. షర్మిలకు మల్లికార్జున ఖర్గే నుండి ఆహ్వానం అందింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కర్ణాటక నుండి రాజ్యసభ పదవిని వై.ఎస్. షర్మిలకు ఇచ్చే ప్రతిపాదనను ఆ పార్టీ నాయకత్వం చేసిందని ప్రచారం సాగుతోంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి అభ్యర్థులను మార్చాలని వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. 40 నుండి 60 స్థానాల్లో వైఎస్సార్‌సిపి అభ్యర్థులను మార్చనున్నారు. వైఎస్సార్‌సిపి అసంతృప్తులు వై.ఎస్. షర్మిల వెంట నడిచే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వై.ఎస్. షర్మిల ప్రచారం కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని సమాచారం. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై షర్మిల కేంద్రీకరించనున్నారు.

### 'కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం'

కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని ఇది వరకే నిర్ణయించామని షర్మిల అన్నారు. మంగళవారం ఇడుపులపాయలో తన తండ్రి , దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధిని సందర్శించి నివాళులర్పించారు. కుమారుడు రాజారెడ్డి, కాబోయే కోడలు ప్రియా అట్లూరిని తీసుకుని ఆమె అక్కడికి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని గతంలోనే మిగతా 9లో..



## స్తంభించిన రవాణా



- **ఎంవీ యాక్ట్ సవరణకు నిరసనగా ట్యాంకర్ డ్రైవర్ల సమ్మె**
- **పెట్రోల్, డీజిల్ కోసం బంకుల ముందు జనం బారులు**
- **హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్**
- **సమ్మె విరమణపై గందర గోళం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సోమవారం నుంచి ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు చేపట్టిన సమ్మెతో రాష్ట్ర వ్యాప్తంగా జనజీవనం స్తంభించింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023 మోటారు వాహనాల హిట్ అండ్ రన్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా వారు ఆందోళన బాట పట్టడంతో రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ సరఫరా నిలిచి పోయింది. హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులను యజమానులు మూసివేశారు. చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో అప్రమత్తమైన వాహనదారులు తెరిచి ఉన్న పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం క్యూ కట్టారు. దీంతో హైదరాబాద్ నగరంలో పలు చోట్ల రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రద్దీ, క్యూ లైన్ పెరిగిన దరిమిలా నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు బారికేడ్లు పెట్టి ట్రాఫిక్‌ను మళ్ళించారు. పంజాగుట్ట నుంచి లక్డీకాపూల్ వరకు, అక్కడి నుంచి మెహిదీపట్నం, హైటెక్‌సిటీ ఐకియా చౌరస్తా, ఎల్బీనగర్, మియాపూర్, కూకట్ పల్లి వరకు రెండు గంటల పాటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయాయి. దీంతో సాయంత్రం పూట ఆఫీసులు, పాఠశాలల నుంచి ఇంటికివెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## రాయదుర్గం-ఎయిర్‌పోర్ట్ మెట్రో ఆపండి

**పాతబస్తీకి విస్తరణ చేపట్టండి : సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలపై డీపీఆర్‌తో పాటు ట్రాఫిక్ అధ్యయనాలను త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాయదుర్గం-ఎయిర్‌పోర్టు మెట్రో ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టాలని ఆదేశించారు. మెట్రో విస్తరణపై సీఎం ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న మార్గాలు, కొత్త ప్రణాళికలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్-హయత్‌నగర్, మియాపూర్-పటాన్‌చెరు, రాయదుర్గం-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఎంజీబీఎస్-ఎయిర్‌పోర్టు, నాగోల్-రాజేంద్రనగర్ మార్గాల్లో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పాతబస్తీ మెట్రోపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించాలని సూచించారు. అక్కడి మార్గాల్లో 103 మత పరమైన, చారిత్రక కట్టడాలపై ఎలాంటి ప్రభావం పడకుండా రోడ్డు విస్తరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సమీక్షా సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎమ్‌డీ ఎన్వీఎస్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దారుల్‌షిఫా నుంచి ఫలక్‌నుమా జంక్షన్ వరకు 100 అడుగుల రోడ్డు కోసం పరిశీలించాలని సూచించారు. మిగతా 9లో..



## గృహలక్ష్మీ పథకం రద్దు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత ప్రభుత్వ పథకమైన గృహలక్ష్మీ పథకాన్ని ఉపసంహకరిస్తూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం జివో జారీ చేసింది. గృహలక్ష్మీ పథకం కింద నాలుగు లక్షల ఇళ్లకు మూడు లక్షల ఆర్థిక సహాయం(100 శాతం సబ్సిడితో) అందజేసేందుకు గత ప్రభుత్వం నిర్దేశించింది. ఇందుకు సంబంధించి 2,12,095 మంది లబ్దిదారులకు శాం క్షన్ ఆర్డర్లను ఆయా జిల్లా కలెక్టర్లు మంజూరు చేశారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరిట ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట జాగా వున్న పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం, ఇళ్లు లేనివారికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో గతంలో వున్న గృహలక్ష్మీ పథకాన్ని ఉపంసహరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా శాఖలకు ఆదేశాలిచ్చింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-01-2024


# సాధికారతపై మహిళలకు భరోసా



## గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

సాధికారతపై మహిళలకు భరోసా కార్యక్రమం గురించి హెచ్.పీ, భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం హెచ్.పీ, భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అజయ్, ఆదినారాయణ, నర్సయ్యలు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే సబ్సిడీల గురించి, భీమా గురించి వారు ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం జన ఆరోగ్య యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహాయ వైద్యాధికారిణి విద్య పిలుపునిచ్చారు. సోమవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వికసిత్ సంకల్ప భారత్ కార్యక్రమం నిర్వహించారు. వికసిత్ సంకల్ప భారత్ క్యాలెండర్లలను ఆవిష్కరించి ప్రజలకు అందించారు. బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా.సమత ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.విద్య మాట్లాడుతూ ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏటా కుటుంబానికి 5లక్షల ఆరోగ్య భీమా అందిస్తుందని కొనియాడారు. 75లక్షలకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సాధికారతపై మహిళలకు భరోసా కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే సబ్సిడీల గురించి, భీమా గురించి వారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సత్యనారాయణ,ఆశా వర్కర్లు కల్పన, జాకీరా,సుజాత,సుగందా తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి



### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ కు వినతి పత్రం

టైమ్స్ అఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని, ఆమెకు భారత రత్న అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, మంగళవారం బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, దేశ స్వాతంత్రానికి ముందే ఆడవాళ్లకు వంటింటికే పరిమితమైన రోజులు అవి అని, ఆడవాపిల్లకు చదువు ఏంటి అని, మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో భర్త జ్యోతిరావు పూలే చదువు చెప్పడంతో దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచి నటువంటి గొప్ప ధైర్య శైలి సావిత్రిబాయి పూలే అని అన్నారు. తన జీవితంలో అనేక ఆటుపోట్లను అనేక అవమానాలను భరించి సమాజ సేవలో ఆమె జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని తెలిపారు. ఆమె జీవితం నేటి మహిళలకు ఆదర్శమని, అలాంటి మహిళను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి నప్పుడే సరైన గుర్తింపు లభించినట్టు అవుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, శ్రీపతి రాములు, అరెందుల రాజేశం, అంకం సతీష్, మిట్టపల్లి రాజశేఖర్, ముడుసు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప గుట్టపై జెండా ఆవిష్కరణ..

### అయ్యప్పస్వాములచే అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ అయ్యప్ప స్వామి సేవాసమితి ఆధార్యములో మాక్లూర్(డక్ ఫారం ) అయ్యప్ప గుట్టపై, 18 వ వార్షికోత్సవం పురస్కరించుకొని, అయ్యప్ప స్వాములు కాషాయ జెండా ఆవిష్కరించారు.ప్రతి సంవత్సరం జనవరి 1 న ఈ జెండా కార్యాక్రమం చేపడుతామని గంగారాం గురు స్వామి తెలిపారు. అయ్యప్ప స్వాములంత మాక్లూర్ గ్రామ నడిమధ్యలో గల ఆంజనేయ స్వామి మందిరము నుండి అయ్యప్ప గుట్ట వరకు మూడున్నర కిలోమీటర్లు బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలిలన్ని అయ్యప్ప నామ స్మరణముతో మారు మ్రోగయ్. అయ్యప్ప స్వాములతో పాటు సివిల్ స్వానులు కూడా బైక్ ర్యాకిలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా గురు స్వాములు మాట్లాడుతూ ఈ గుట్ట 5 ఎకరాలు అయ్యప్ప స్వామి పేరున గత 18 సంవత్సరాలన క్రింద రిజిస్టేషన్ అయ్యిందని అప్పుడే అయ్యప్ప గుడికి భూమిపూజా చేశామని, ఇప్పడికి ఎలాంటి పనులు జరుగతులేవని అన్నారు.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే మండల గ్రామాల సాగ్రాములకు, ప్రజలకు అందుబాటులో యుంటుందని తెలిపారు.అనంతరం అయ్యప్ప గుట్టపై అందరికి బిక్ష (అన్నదానం) అయ్యప్ప స్వాములు నిర్వహించారు.కార్యక్రమములో గంగరామ్ గురుస్వామీతోపాటు సద్గురు గురుస్వామీ,రవికాంత్ గురుస్వామి, ప్రభు గురస్వామి, హేమంత్ పేరు స్వామి, గంగాధర్ గధస్వామి,ఇంద్రకిరణ్ గధస్వామి,రాజ్నీష్ గంటస్వామి, వెంకట రమణ గంటస్వామి,రాజన్న కత్తిస్వామి, కార్తీక్ కన్నెస్వామి, వెంకట్ కన్నెస్వామి, శ్రీకాంత్ కన్నెస్వామి, రేవంత్ కన్నెస్వామి, వీరితోపాటు మాక్లూర్ మాధపూర్ ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రోటరీ క్లబ్ బృందం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక నిజామాబాద్ ఇంటిగ్రేటెడ్ డిస్టిక్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతుకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నోటుబుక్స్, పెన్నులను అందజేశారు. క్లబ్ అధ్యక్షు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు జ్ఞాన ప్రకాష్, జగదీశ్వరరావు, శ్రీనివాసరావు, దర్శన్ సింగ్, కమల్ ఇనాని తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో జిల్లా మరింత పురోగతి సాధించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ఐ.డి.ఓ.సీలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్







నూతన సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు ముందుగా న్యూ ఇయర్ కేక్ కట్ చేసి సంబరాలకు శ్రీకారం చుట్టారు. అధికారులు,అనధికార ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల బాధ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తదితరులు జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. నూతన సంవత్సర సంబరాలతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకటించారు.ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరింత సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.కలెక్టర్ ను కలిసిన వారిలో జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా శాఖల జిల్లా అధికారులు సింహాచలం, జయసుధ, యోహాన్, రమేష్, డాక్టర్ సుదర్శన్, రవీందర్, వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలో అయోధ్య శ్రీరామ మందిర అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని శ్రీరామాలయంలో అయోధ్య శ్రీరామ మందిర పూజిత అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం బోధన్ మండలంలోని ఉట్పల్లి గ్రామానికి తీసుకెళ్లి గ్రామస్తులు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి అక్షింతలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బోయి తిరుమలేష్, చామకూర రమేష్ రెడ్డి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి

### కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలను దరఖాస్తు చేసుకోవడంలో ప్రజలకు ఎలాంటి సందేహాలున్న అధికారులు వాటిని ఓపికగా నివృత్తి చేయాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా పేర్కొన్నారు.మంగళవారం బోధన్ పట్టణంలోని పలు వార్డులలో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి తో కలిసి అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అభయ హస్తం దరఖాస్తులను,అధికారులు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు.ప్రజలందరూ అభయ హస్తం పథకాలకు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను లబ్ది పొందాలని ఆమె సూచించారు.కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోవడానికి వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్, మున్సిపల్ డిఈ శివనందం,కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ తదితరులు ఉన్నారు.

## యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని రిజిస్ట్రార్ కార్యాలయ ముట్టడి

### డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రిజిస్టార్ కు అందజేసిన ఏబీవీపీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ లో నెలకొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ముట్టడించారు. యూనివర్సిటీలో క్లాసెస్ బైకాట్ చేసి విద్యార్థుల ందరూ భారీగా తరలివచ్చి యూనివర్సిటీ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. తెలంగాణ యూనివర్సిటీ సమస్యలకు నిలయంగా మారిందని, ఉన్నతాధికారులు యూనివర్సిటీని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని విద్యార్థులు రిజిస్ట్రార్ కు అధికారులకు వివరించారు. విద్యార్థుల డిమాండ్స్ విన్న రిజిస్టర్, అధికారులు అన్ని డిమాండ్లను త్వరగా హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. హామీలు నెరవేర్చని పక్షంలో రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బచ్చన బోయిన శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, నాయకులు సాయి కృష్ణ, ప్రమోద్, అమృత్ చారి, సింహాద్రి, సాయికుమార్, నరేష్, సంతోష్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.పరిష్కరించాల్సిన డిమాండ్స్ ఇవే ఈసీ నిర్ణయాలు వెంటనే అమలు చేసి అవినీతి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, విధులు సరిగా నిర్వహించని అధికారులపై, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, హాస్టల్ సమస్యల పరిష్కరించి మంచిగా వంట చేసే వంట మనుషులను నియమించాలని, విద్యార్థులకు లైబ్రరీలో హాస్టల్లో వైఫై సౌకర్యం కల్పించాలని, స్పోర్ట్స్, గ్రాండ్ సమస్యలు పరిష్కరించాలని, స్పోర్ట్స్ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, యూనివర్సిటీలో బాలికలకు నూతన గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం నిర్మించాలని, హాస్టల్లో జిమ్ము సౌకర్యం, స్టడీ చేర్స్, రీడింగ్ రూములను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ప్లేస్మెంట్ సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీలో ప్రతి డిపార్ట్మెంట్లలో ఉన్న ల్యాబ్ లను మెరుగుపరచి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, హెల్త్ కేర్ ను 24 గంటలు విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, మెడికల్ స్టాఫ్ ను నియమించాలని, నూతన అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, యూనివర్సిటీలో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పలు డిమాండ్ చేశారు.

## మాజీ ఏజిపిని కలిసిన అడ్వకేట్ రాజలింగు

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



సీనియర్ న్యాయవాది, మాజీ ఏజిపి ఏ రాంబాబ్‌ను మంగళవారం చెన్నూరులోని తన నివాసంలో అడ్వకేట్, సోషలిస్ట్ నాయకులు డా. రాజలింగు మోతె కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనకు లార్డ్ గౌతమ బుద్ధుని చిత్ర పటాన్ని బహుకరించారు. అనంతరం మాజీ ఏజిపి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

TIMES OF VARTHA (03-01-24)f_times of varha main (13-2).qxd 1/3/2024 6:46 AM Page 3



# ఐదవ రోజు ప్రజాపాలన గ్రామ సభలు జరిగే వివరాలు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ప్రజాపాలన ఐదవ రోజు (03-01-2024) బుధవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 116 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు. ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలం రాయన్నపేట బ్రాహ్మనపల్లి, చింతకాని మండలం పందిల్లపల్లి, కోమట్లగూడెం, ఏన్కూరు మండలం భద్రుతండా, శ్రీరాంగిరి, కల్లూరు మండలం వెస్ట్లోకవరం, కల్లూరు, ఎర్రబోయినపల్లి, కామేపల్లి మండలం రామకృష్ణాపురం, పింజరమడుగు, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు, గోళ్ళపాడు, కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు, రాజ్య తండా, కూసుమంచి మండలం కూసుమంచి, నాయకన్ గూడెం, పాలేరు, మధిర మండలం చిలుకూరు, మధిర మున్సిపాలిటీ 17 వ వార్డు, 3వ వార్డు, ముదిగొండ మండలం బాణాపురం, ముదిగొండ, నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి, పెనుబల్లి మండలం వివిఎంబంజర, కోండ్రుపాడు, రఘునాథపాలెం మండలం బూడిదంపాడు, మంచుకొండ, వీఆర్‌బంజర, సత్తుపల్లి మండలం కాకర్లపల్లి, గంగారం, సింగరేణి మండలం సింగరేణి, గాదెపాడు, గిద్దవారిగూడెం. తల్లాడ మండలం కలకొడిమ, తల్లాడ, తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం, పిండిప్రోలు, ఏలువారిగూడెం, వేంసూరు మండలం కుంచపర్తి, అడసర్లపాడు, వైరా మండలం రెబ్బవరం, గరికపాడు, వైరా మున్సిపాలిటీ 9వ వార్డు, ఎర్రుపాలెం మండలం రాజుపాలెం, గోసవాడు గ్రామాల్లో, మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం మోటమర్రి, కలకోట, చింతకాని మండలం బస్వాపురం, నేరడ, ఏన్కూరు మండలం కేసుపల్లి, రేపల్లెవాడ, కల్లూరు మండలం ఈస్ట్‌లోకవరం, కల్లూరు, పెద్దకోరుకొండి, కామేపల్లి మండలం నెమలిపురి, పాత లింగాల, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్, పోలెపల్లి, కొణిజర్ల మండలం సింగరాయపాలెం, అమ్మపాలెం, కూసుమంచి మండలం కూసుమంచి, నాయకన్‌గూడెం, గురవాయి గూడెం, మధిర మండలం మాటూరుపేట, మధిర మున్సిపాలిటీ 19వ వార్డు, 12వ వార్డు, ముదిగొండ మండలం బాణాపురం, ముదిగొండ, నేలకొండపల్లి మండలం బోదులబండ, నాచెపల్లి, అనాసాగరం, పెనుబల్లి మండలం వివిఎం. బంజర, గణేష్‌పాడు, రఘునాథపాలెం మండలం చిమ్మపూడి, లచ్చిరాం తండా, మూలగూడెం, సత్తుపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు, 16 వ వార్డు, సత్తుపల్లి మండలం గౌరిగూడెం, గంగారం, సింగరేణి మండలం సింగరేణి, మాణిక్యారం, వెంకటి యాతండా, తల్లాడ మండలం బస్వాపురం, బిల్లుపాడు, తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా పిండిప్రోలు, ఎదుల్లా చెరువు, వేంసూరు మండలం బీరపల్లి, రామన్నపాలెం, వైరా మండలం గొల్లపూడి, దాచపురం, వైరా మున్సిపాలిటీ 10 వ వార్డు, ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం, గుంటుపల్లి గోపవరం గ్రామాల్లో, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉదయం 33వ డివిజన్ గాంధీనగర్, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట, 35వ డివిజన్ మోతినగర్, 36 వ డివిజన్ గాంధీచౌక్, 37వ డివిజన్ కమాన్‌బజార్, 38వ డివిజన్ ఖిల్లాబజార్, బికె బజార్, 39 వ డివిజన్ మేదరబజార్, 40 వ డివిజన్ మోమినాన్ బజార్, 42వ డివిజన్ రాజుదర్వాజ నిజాంపేటల్లో, మధ్యాహ్నం 33వ డివిజన్ గాంధీనగర్, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట, 35వ డివిజన్ మోతినగర్, 36వ డివిజన్ గాంధీచౌక్, 37వ డివిజన్ కమాన్‌బజార్, 38వ డివిజన్ ఖిల్లాబజార్, బికె బజార్, 39వ డివిజన్ మేదరబజార్, 40వ డివిజన్ మోమినాన్ బజార్, 42వ డివిజన్ రాజుదర్వాజ, నిజాంపేట ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## పెట్రోల్ బంకులో డిజిల్ కొరత



### వాహన దారులకు తప్పని తిప్పలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని పెట్రోల్ బంకులో పెట్రోల్, డిజిల్ అయిపోవడంతో ఇటు వాహనదారులకు అటు రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పుడు రైతులకు దున్నుకాలకు, పంటపొలాల సాగుకు అధిక మొత్తంలో డీజిల్ అవసరపడుతుండాంతో పెట్రోల్ ట్యాంకర్ల నిర్వహకులు బుధవారం తేదీ 03-01-2024 నుండి సోమవారం తేదీ: 07-01-2024 వరకు రవాణా నిలిచి పోవడం వలన ప్రజలకు, వాహన దారులకు, తిప్పలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మంగళ వారం అన్ని పెట్రోలు బ్యాంకుల్లో వాహన దారులు లైన్ల కొద్దీ క్యాన్లను ఉంచారు. నర్సాపూర్ అన్ని పెట్రోల్ బంకులో డిజిల్ అయిపోవడంతో క్యూ లో గంటల తరబడి నిలబడి కొంటున్నారు. అక్కడ కొందరు దళారులు రైతులను అదునుగా చూసుకొని బ్లాక్లో అమ్ముతున్నారు. బంక్ యజమానులు సమాచారం మేరకు లారీ డ్రైవర్ల సమ్మె వలన డిజిల్ పెట్రోల్ కొరత ఏర్పడుతుందని తెలిపారు.

## తలమడ్ల గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ



టైమ్స్ అఫ్ వార్త - రాజంపేట

మండలంలోని తలమడ్ల గ్రామంలో మంగళవారం ప్రజాపాలన దరఖాస్తులను ప్రత్యేక అధికారి రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు తలమడ్ల గ్రామంలో 538 దరఖాస్తులు అందాయని స్థానిక సర్పంచ్ యాదవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ నర్మాల రాజు, సొసైటీ డైరెక్టర్ శివకుమార్, శ్రవణ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మున్సిపల్ చైర్మన్ తూము పద్మశరత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. మంగళవారం పట్టణంలోని తట్టికొట్ కాలనీ లోని పద్మశాలి భవన్ లో పద్మాశాలి సంఘం గంగుల దేవిదాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి ముఖ్య అతిధిగా విచ్చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా చైర్ పర్సన్ పద్మావతి మాట్లాడుతూ పద్మశాలి భవనంపై కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టెందుకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్, పట్టణ పద్మశాలి సంఘం ప్రతినిధులు గంగుల లక్ష్మణ్, అడేపు గంగాధర్, మాజీ కౌన్సిలర్ బొడ్డు రవి, దినేష్, సంతోష్ ,వినోద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ శశాంకకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ప్రజాప్రతినిధులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



జిల్లా కలెక్టర్ శశాంకకు మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులు ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సరం పురస్కరించుకొని అధికారులు ప్రజా ప్రతినిధులు స్వీట్స్, మొక్కలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, నోట్స్‌లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడి పూడి నవీన్ రావు,అదనపు కలెక్టర్ డేవిడ్,డిఆర్డిఏ పీడీ సన్యాసయ్య, ఈఈ ఆర్ అండ్ బి తానేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, సహకార శాఖ అధికారి ఖుర్షీద్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, మైనార్టీ వెల్ఫేర్ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మత్స్య శాఖ అధికారిని నాగమణి, బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి,కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం కేసు నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట/మెదక్

మెదక్ జిల్లా రామయంపెట్ మండల కేంద్రంలో ఇంటర్ మీడియట్ చదువుతున్న మహ్మద్ షాదుద్దీన్ కుద్దూస్ వయసు 19 తండ్రీ జహరుద్దీన్ డిసెంబర్ 23, 2023 న ఇంటి నుండి బయటకు వెళ్ళాడు. 5 రోజుల తరువాత యధావిధిగా ఇంటికి తిరిగివచ్చాడు. కానీ మళ్లీ తన కుమారుడు వచ్చినా గత రెండు రోజుల నుండి మళ్లీ కనిపించకుండా పోయాడని తండ్రి జహరుద్దీన్ రామాయంపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. స్థానిక రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. యువకుని ఆచూకి ఎక్కడ కనిపించినా సమాచారం అందించాలని పోలీసు సిబ్బంది తెలిపారు.

## ప్రమాదవశాత్తు నివాసపు గుడిసె దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం చెందిన నివాసపు గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే ఎస్సి కాలనీలోని గ్యార బాలయ్య కు చెందిన నివాసపు గుడిసెను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. దాని పక్కనే మరియొక రేకుల షెడ్డులో వారు నిద్రించారు. షెడ్డులో బాలయ్య, భార్య నర్సవ్వ, కుమారుడు బాలరాజు నిద్రించగా, అర్ధరాత్రి సమయం కావడంతో ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పరిహారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

## దరఖాస్తు స్వీకరణలో పూరింపుపై ప్రజలకు అవగాహన పరచాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం గ్యారెంటీ ల పథకాలకు స్వీకరిస్తున్న దరఖాస్తుల పూరింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించాలని, సమస్యలను నివృత్తి చేస్తూ దరఖాస్తు స్వీకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. మంగళవారం బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. దరఖాస్తు స్వీకరణ పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ప్రతి ఒక్కరు వద్ద దరఖాస్తు స్వీకరించాలని కలెక్టర్ తెలియజేశారు. వైద్య శిబిరం ఏర్పాటును ప్రజలకు తెలిసేలా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తు స్వీకరణలో దరఖాస్తు దారుని పేరు, సెల్ నెంబర్ తప్పక నమోదు చేయాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా మరుగుదొడ్ల సౌకర్యం ఉన్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల స్వీకరణ కొరకు ఏర్పాటు చేసిన టెంట్, బారి కేడింగ్ సైన్ బోర్డ్ లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట సర్పంచ్ ఇర్ప మమత, వైస్ ఎంపిపి గణేష్, ప్రత్యేక అధికారి నరేందర్, బాలరాజు, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బర్ధన్ బాటను ఎంచుకోవాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ జానిమియా పిలుపు.




టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

సమాజ శ్రేయస్సు కై నిస్వార్థంగా పనిచేసిన ఆదర్శమూర్తి మాజీ రాజ్యసభ సభ్యులు ఏబీ బర్ధన్ బాటలో ప్రస్తుత యువత నడవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ జానీ మియా యువతకు పిలుపునిచ్చారు. స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో జరిగిన సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ ఎనిమిదో వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నిస్వార్థ జీవితం అంటే ఏ విధంగా ఉంటుందో తెలియజేసిన ఆదర్శమూర్తి బర్ధన్ అని ఆయన కొనియాడారు. విద్యార్థిగా ఉన్న సమయంలో విశ్వవిద్యాలయాల సమస్యల పరిష్కారం కై పోరాటం గావించారన్నారు. యువజన నాయకుడిగా దేశాన్ని పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు భర్ధన్ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మిక నేతగా కార్మికులపై జరుగుతున్న ఆగడాలను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణ కై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి బర్ధన్ అన్నరు. కార్మికుల హక్కుల సాధనకై 20 కు పైగా సార్లు జైలుకు వెళ్లిన త్యాగజీవి ఆయన కొనియాడారు. ఆడంబరాలు లేని ఆయన జీవితం ఎంతోమంది దేశ నాయకులకు ఆదర్శవంతమైన బర్ధన్ ఎంచుకున్న బాటను ప్రస్తుత యువత ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు,పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వర్లు,తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ , జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మీనారాయణ తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలి : ఆర్డీవో భుజంగరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ మహోత్సవంలో కొత్త రేషన్ కార్డుకు సంబంధించిన దరఖాస్తును కూడా తీసు కుంటామని ఆర్డీవో భుజంగరావు తెలిపారు. కొత్త రేషన్ కార్డుకు సంబంధించిన దర ఖాస్తు ప్రభుత్వం నుంచి రాలేదని, తెల్ల కాగితంపై దర ఖాస్తు చేసుకుంటే సరిపోతుంది అన్నారు. సోషల్ మీడి యాలో వైరల్ అవుతున్న రేషన్ కార్డు నమూనా నకిలీదని ఆర్డీవో పేర్కొన్నారు. అభ్యర్థులు అన వసరంగా ఇబ్బందులకు గురి కాకుండా సూచించిన మాదిరిగా తెల్ల కాగితంపై దరఖాస్తు సమర్పిస్తే సరిపోతుందని పేర్కొన్నారు

## కేక్ కట్ చేసి విధ్యార్థులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం





స్థానిక 42 వ డివిజన్ బికే బజార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేక్ కట్ చేసి విధ్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, నగర అద్యక్షులు మొహమ్మద్ జావీద్ , మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మినారయణ, సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, 42 వ డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల, కాంప్లెక్స్ హెచ్ యం శైలజలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవికుమార్, ఉపాధ్యాయులు రాంబాబు, అంగన్వాడీ టీచర్ లు భవాని, నాగమణి తదితరులు పాలొగొన్నారు.

TIMES OF VARTHA (03-01-24)f_times of varha main (13-2).qxd 1/3/2024 6:46 AM Page 4



# ప్రజా పాలన దరఖాస్తులు అన్ని గ్రామాల్లో, వార్డుల్లో అందుబాటులో ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి**





ప్రజా పాలన దరఖాస్తులను అన్ని గ్రామ, వార్డులలో పుష్కలంగా అందుబాటులో ఉంచామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజాపాలన నాల్గవ రోజైన మంగళవారం దోమకొండ మండలం లింగుపల్లి, తూజాల్ పూర్, బిక్నూర్ మండలం బస్వాపూర్, మాచారెడ్డి మండలంలోని బండ రామేశ్వర్ పల్లి, అక్కాపూర్, పాల్వంచ, రామారెడ్డి మండలంలోని ఖన్నాపూర్ లో కొనసాగుతున్న కార్యక్రమ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లు, దరఖాస్తు ఫారాలు నింపేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు, గ్రామ కార్యదర్శుల వద్ద ఉన్న దరఖాస్తులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీరు, టెంట్, కుర్చీల వంటి సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేస్తున్న దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. గ్రామాలలోని కుటుంభాలకు అనుగుణంగా కలర్ లో ముద్రించిన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని, కుటుంబ యజమాని రేషన్ కార్డు, ఆధార్ కార్డు చూయించి ఉచితంగా దరఖాస్తు ఫారం పొంది వాలంటీర్లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఫారం పూరించి కుటుంబం నుండి అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం ఇస్తే సరిపోతుందని అన్నారు. ఏ ఏ పథకాలకు లబ్ది కావాలో ఆయా పథకాలకు టిక్ మార్కు చేయాలని, రేషన్ కార్డు లేకుంటే లేదని, కొత్తది కావాలని, రేషన్ కార్డులో కొత్తగా సభ్యుని పేరు చేర్చాలంటే కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్కన నూతన సభ్యుడు అని నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనివార్య కారాణాలవల్ల నేడు దరఖాస్తు చేసుకోలేని వారు లబ్ది చేకూరాదేమోనని బయపడవలసిన అవసరం లేదని, ఈ నెల 6 లోగా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయవచ్చని అన్నారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. గ్రామ సభల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తులను గ్రామ పంచాయతీ వారీగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. గత డిసెంబర్ 28 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీల ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నదని, డిసెంబర్ 30 న నాటికి మూడు రోజులలో 1,07,262 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, భిక్నూర్ , దోమకొండ, పాల్వంచ ఎంపిడిఓలు అనంత రావు, చెన్నారెడ్డి, జయంత్ రెడ్డి, మాచారెడ్డి తహసీల్దార్ శ్వేత ( మండల ప్రత్యేకాధికారులు) , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే అయ్యప్ప ఆరట్టు మహోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప ఆరట్టు మహోత్సవం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామూహిక పంచామృత అభిషేకం, జలాభిషేకం, పుష్పాభిషేకం ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఉత్సవ విగ్రహాలను వీధుల గుండా ఊరేగించి, కల్కి చెరువు కట్టకు తీసుకెళ్లి చక్రస్నానం చేయించుకొని ఆలయంలో యధా స్థానంలో ప్రతిష్టిస్తామన్నారు. అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం, భజన కార్యక్రమం తో పాటు, భక్తులకు అన్నప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అయ్యప్ప మాల ధరించినగురు స్వాములు, స్వాములు, అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు, మాత స్వాములు, భక్తులు, అందరూ సకాలంలో హాజరై అయ్యప్ప ఆరట్టు మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన భక్తులను కోరారు.

## అన్నదాన ట్రస్ట్ కు 2,11, 1 16, అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన ట్రస్ట్ కు నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త రెండు లక్షల పదకొండవేల ఒక వంద 16 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడఅయ్యప్పగురుస్వాములు బెజుగం శంకర్ గుప్తా, కొత్తకొండ భాస్కర్, తాటి ప్రశాంత్ గుప్తా, పడిగెల సుధీర్ గుప్తా, నిజామాబాద్ స్వాములు బెడిద అనిల్, తదితరులు, పాల్గొన్నారు.

## తుజాల్ పూర్ గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



**టైమ్స్ ఆఫ్ వార్త - బిబిపేట/కామారెడ్డి**

జిల్లాలోని బిబిపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా మంగళవారం ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సుతారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు భూమా గౌడ్, పార్టీలకు అతీతంగా కాకుండా అందరం సమానమే అని రాజకీయ నాయకులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఆరు తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి భారీ ఎత్తున తరలివచ్చారు.

## జిల్లా జడ్జి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపి కల్మేశ్వర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కోర్టు కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాలను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ శింగెనవార్, అదనపు డిప్యూటీ పోలీస్ కమీషనర్ (లా అండ్ ఆర్డర్) ఎస్. జయరామ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ శింగెనవార్ కు పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ అదనపు డిప్యూటి పోలీస్ కమీషనర్ ( లా అండ్ఆర్డర్) ఎస్. జయ్ రామ్, అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఎ.ఆర్) గిరిరాజు, పరిపాలన అధికారి (ఎ.ఓ) శ్రీనివాస్, సి.టి.సి ఎ.సి.పి టి.ఎస్. శ్రావణ్ కుమార్, నిజామాబాద్ ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, సి.సి.ఆర్.బి ఎ.సి.పి లు ఎమ్. కిరణ్ కుమార్, నారాయణ, కె. రాజశేఖర్రాజు, ఎ. రవిందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ శ్రీశైలం, సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వు విభాగం సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, ఐ.టి. కోర్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ కీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బీజేపి సీనియర్ నాయకులు, జాతీయ సెన్సార్ బోర్డు సభ్యులు భార తీయ జనతా పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలుతో పాటు అభివృద్ధి పథంలోకి వెళ్తున్న ందున, బీజేపీకీ రాజీ నామా చేస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జూలూరి సుధాకర్ తో పాటు కుర్మ సురేందర్, బొంపల్లి ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, ఊరు దొండ రవి,అంతంపల్లి సుధాకర్ రెడ్డి,భీంరెడ్డి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర్ కాలనీలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీలో బత్తిని విటల్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి, హారతులు ఇచ్చి, నైవేద్యం పెట్టారు. పూజ నిర్వహించిన పూజారులకు, గురు స్వాములకు, భజనకారులకు, శాలువా కప్పి సత్కరించారు. పూజలలో పాడిన భక్తి గీతాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి, గురుస్వాములు పిన్నూ రి మల్లికార్జునరావు, తోపాటు అయ్యప్ప మాల ధరించిన గురు స్వాములు, స్వాములు, మాత స్వాములు, భక్తులు, హిందూ బంధువులు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు బుక్స్ అందజేసిన కలెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన అధికార, అనధికార ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు అందించిన దుప్పట్లు, నోట్ బుక్కులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వీకరించి,వాటిని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అందజేశారు.పూల బొకేలకు బదులుగా పేద విద్యార్థులకు అందించేందుకు వీలుగా బ్లాంకెట్లు,నోట్ బుక్కులు తేవాలని జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి విశేష స్పందన లభించింది. పాలనాధికారిని కలిసేందుకు వచ్చిన వారందరు పెద్ద ఎత్తున దుప్పట్లు, నోట్ బుక్కులు తీసుకురాగా,కలెక్టర్ వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశిస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీ తదితర సంక్షేమ శాఖల అధికారులకు అందజేశారు.నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వసతి గృహాల విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని, ప్రత్యేకించి ప్రస్తుత చలికాలం బారి నుంచి కాపాడుకునేందుకు దుప్పట్లు ఉపయుక్తంగా నిలుస్తాయని పలువురు హర్షం వెలిబుచ్చారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాదు అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా బాసర అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోఛానలతో ఆశీర్వదించారు. అమ్మవారి కృపకు నిరంతరం సేవ కార్యక్రమాలు నిర్వహించే సూర్యనారాయణను ఆశీర్వదించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వివిధ సంఘాల నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

2024 నూతన సంవత్సరం సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,టిపిసిసి ఉపాధ్యక్షుడు, తాహెర్ బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గం, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఆంజనేయులు,తోట రాజశేఖర్,బాపూజీ వచనాలయం కమిటీకి చెందిన భక్తవత్సలం తదితరులు కలెక్టర్ ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు. అదేవిధంగా స్నేహ సొసైటీ చిన్నారులతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి వారికి తినిపించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, లయన్స్ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తదితర సంఘాల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఖాజాపుర్ గ్రామంలో గ్రామ సభ...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించారు.ప్రజల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐకెపి కృష్ణవేణి, సాలూర తహసీల్దార్ మల్లయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, ఎన్.ఎస్.యూ.ఐ. బోధన్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ చింతం నాగయ్య, స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-01-2024


# ప్రజా పాలన సభలలో ప్రతీ దరఖాస్తును స్వీకరించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలలో ప్రజల అందించే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఖుద్వాన్పూర్, వన్నెల్ (కె), మచ్చర్ల, ఆర్మూర్ పట్టణంలోని 14వ వార్డులో కొనసాగుతున్న ప్రజా పాలన సభలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారు, దరఖాస్తులను అందుబాటులో ఉంచారా, దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా, తాగునీరు, నీడ, కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. దరఖాస్తుఫారంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా స్వీకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు, రెవెన్యూ సంబంధిత అంశాలు, సి.సి రోడ్ల నిర్మాణాలు వంటి ఏ విషయంలోనైనా ప్రజలు ప్రజాపాలన సభలలో అధికారులకు అర్జీలు అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే ఐదు గ్యారెంటీలు కాకుండా ఇతర అంశాలపై వచ్చే దరఖాస్తుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని, వారు ఏయే పథకాల కు దరఖాస్తు చేశారనే వివరాల వద్ద రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని తెలిపారు. దరఖాస్తులు అందించేందు కు వచ్చే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా యాలు అందుబాటు లో ఉండేలా చూసు కోవాలని, వారికి సంతృప్తికర స్థాయిలో సేవలందించాలని హితవు పలికారు. ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలో సాఫీగా నిర్వహిస్తూ పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, నోడల్ అధికారి జగన్నాథ చారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

## సింగరేణి నూతన గనులకు కృషి
## ప్రజల కోసమే పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి
## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్, గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన వారందరికీ తప్పకుండా ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్, గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని, తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే ప్రజలతో సెక్రటేరియట్ కలకలాడుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణి కాంట్రాక్ట్, ఔవుట్ సోర్సింగ్ లలో స్థానికులకు 80 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఈ మేరకు సింగరేణి యాజమాన్యం సైతం జిఓ ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ లలో రెండు గ్యారెంటీ లు ఇప్పటివరకే అమలు చేయడం జరిగిందని, అందులో ఒకటి టిఎస్ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండోది రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షల పెంచామన్నారు. సింగరేణి నూతన గనులకై త్వరలోనే ఢిల్లీలో పర్యటించి, సింగరేణి నూతన గనులు కేటాయించేలా కృషి చేస్తానని, అదేవిధంగా జైపూర్ విద్యుత్ ప్రాజెక్ట్ లో 850యూనిట్ల మూడో యూనిట్ కోసం పాటుపడుతానని తెలిపారు. నియోజకవర్గంలో మూడు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేసి, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ ని సందర్శించడం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫౌండేషన్ నిర్మాణం సరిగ్గా జరగలేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క నిరుపేదకు సొంతింటి కల నెరవేర లేదని, కాంగ్రెస్ హయాంలో ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందజేస్తామని తెలిపారు. త్వరలోనే చెన్నూరు నియోజవర్గ ముంపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డు కచ్చితంగా అందజేస్తామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వ ఐదు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ శేషాద్రి, పట్టణ మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, ఇతర ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తి

## బాల బాలికల జట్లకు బుస్సాపూర్ లో సన్నద్ధ శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 20 బాల బాలికల జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి ఆంద్యాల లింగయ్య పర్యవేక్షణలో పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో ఈ ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నట్లు కార్యదర్శులు లింగయ్య తెలిపారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులను ఎంపికల నియమ నిబంధనలను అనుసరిస్తూ 65 కేజీల లోపు వ్యక్తిగత శరీర బరువు ఉన్న బాలికలకు, 70 కేజీల లోపు వ్యక్తిగత శరీర బరువు ఉన్న బాలుర విభాగంలో పరీక్షలు నిర్వహించి ఎంపికలకు అర్హత ఇచ్చారు. అర్హులైన వారిని జట్లుగా విభజించి ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టు ప్రోబబుల్స్ కు ఎంపిక చేశారు. ఈ ఇరుజట్లకు బుస్సాపూర్ లో ఈనెల 9వ తేదీ వరకు సన్నద్ధ శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా తుది జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన జిల్లా జట్లు ఈనెల 11 నుంచి 14 వరకు సిద్దిపేట జిల్లాలోని గద్వాల్ లో గల హౌసింగ్ బోర్డ్ కాలనీ ఐఓసి గ్రౌండ్ లో నిర్వహించనున్న 49వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు పంపుతామన్నారు. ఈ ఎంపికల ప్రక్రియలో అసోసియేషన్ ప్రతినిధులు హైదర్, గంగాధర్, రాజ్ కుమార్ (రాజేశ్వర్), నాగనాథ్, అనురాధ తదితరులు నిర్ణయితలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ప్రతినిధి సాయ గౌడ్, పి ఈ టి లు చౌహాన్ సుమన్ నాయక్, పరంజ్యోతి కుమార్, వినోద్ నాయక్, జ్యోతి, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భూస్వాముల ప్రోద్బలంతో సిపిఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

## రాచకొండ సిపి జి.సుధీర్ బాబుకు సిపిఐ నాయకుల విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఇల్లు లేని నిరుపేదలు సొంతింటి కల సాకారం చేసుకోవడానికి భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటం చేస్తున్న నిరుపేదలకు అండగా నిలిచిన సిపిఐ నాయకులపై భూస్వాముల ప్రోధ్బాలంతో పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి రాచకొండ కమిషనరేట్ సిపి జి.సుధీర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సిపిఐ నాయకులు పాలమాకుల జంగయ్య, ఆందోజు రవీంద్ర చారి మంగళవారం సిపి కార్యాలయానికి వెళ్లి జి. సుధీర్ బాబుకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పలు విషయాలను సిపి దృష్టి కి తీసుకువెళ్తూ వేలాది మంది నిరుపేద కుటుంబాలు సొంతింటి కల నెరవేర్చుకోవడానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకొని ఏళ్ల తరబడి ఎదురుచూసిన ఇల్లు రాకపోవడంతో విసిగి వేసారి అబ్దుల్లాపూర్మెట్ మండలం పాపాయిగూడ భూదాన్ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకోవడం జరిగిందని, గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు సిపిఐ పార్టీ అండగా నిలిచి వారి పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఐ నాయకులపై భూస్వాముల ప్రోత్బలంతో పోలీసులు అక్రమ కేసులు బనాయించడం జరిగిందని ఆ కేసులను ఎత్తివేయాలని వారు సీపీకి విజ్ఞప్తి చేశారు. తాము చేస్తున్న భూ పోరాటం కేవలం ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయడం కోసమేనని ఎవరి ఆస్తులను తాము ఆక్రమించుకోవడంలేదని తెలిపారు. భూ పోరాటం చేస్తున్న నిరుపేదలకు పెద్ద మనసుతో వారి పోరాటానికి సహకరిస్తే నిరుపేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని సిపిఐ నాయకులు సీపీకి విజ్ఞప్తి చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ పోలీసు శాఖకు వన్నె తీసుకువస్తారని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు..



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

దూదిగా సిఎస్ఐ దేవాలయంలో నూతన సంవత్సర సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలంతా శాంతి సమాధానం తో కలిసిమెలిసి జీవించాలని పాతవి మర్చిపోయి కొత్త జీవితం అలవర్చుకోవాలని స్థానిక చర్చి పాస్టర్ రేవ్. ఎం. మోతే ప్రసాద్ భక్తుల ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా భక్తులు నూతన సంవత్సర గీతాలను భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సండే స్కూల్ పిల్లలు యువజన సమాజం వారు స్త్రీల మైత్రి గారు ఈ కార్యక్రమంలో పాల్గొని చర్చి ఫాదర్ చే ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది

# ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణను సన్మానించిన జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఢిల్లీలో జరిగిన అయోధ్య రామ మందిర అభియాన్ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఇటీవల జరిగిన శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో విజయం సాధించడం పట్ల జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డ సన్మానించారు. పార్టీ ఆదేశించాల మేరకు ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీ భలోపేదానికి కృషి చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా ధన్పాల్ సూర్య నారాయణ అర్బన్ లో పార్టీ బలోపేతం పార్టీ కార్యక్రమాల పై కొద్దీ సేపు చర్చించారు.

# పెట్రోల్ కోసం బారులు తీరిన వాహనదారులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో పెట్రోల్ బంకుల ముందు వాహనదారులు బారులు తీరారు. తమ సమస్యలు పరిష్కరించాలని ట్రక్కు,ట్యాంకర్ డ్రైవర్లు ఆందోళనకు దిగడంతో పెట్రోల్ దొరకదని వాహనదారులు పెట్రోల్ కోసం ఎగబడుతున్నారు. బంకు యజమానులు చేసేది లేక నో స్టాక్ బోర్డు లు పెడుతున్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో విషాదం..

## బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో కాంగ్రెస్ నేత మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నూతన సంవత్సర వేడుకలు నసురుల్లాబాద్ మండలం నాచు పల్లిలో తీవ్ర విషాదాన్ని నింపాయి. అర్ధరాత్రి వరకు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించుకున్న గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేత సాదుల రాములు (40) అనే వ్యక్తి హత్యకు గురి కావడంతో గ్రామాల్లో భయభ్రాంతులకు గురయ్యారు. బాన్సువాడ డివిజన్ నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరుపుతుండగా ఓ చోట కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఇరువురు ఒకే చోట విందు చేసుకుంటూ. వారి వారి పార్టీల పాటలు పెట్టి డ్యాన్సులు చేస్తుండగా బిఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకొని కాంగ్రెస్ పాటలు పెట్టవద్దని డిమాండ్ చేయడంతో ఇరువురి మధ్య వాగివాదం పెరిగింది. ఈ సమాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సాదుల రాములుకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని ఇరువురి శాంతింప చేసే సమయంలో గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పై దాడి చేయడంతో రాములు అక్కడికక్కడే సొమ్మ సిల్లి పడిపోయాడు. చికిత్స నిమిత్తం బాన్సువాడకు తరలిస్తున్నామన్న సమయంలో అప్పటికే రాములు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం పోలీసులకు సమాచారం తెలియడంతో గ్రామంలో భారీ బందోబస్తు నిర్వహించారు. నలుగురు ఎస్సైలు, ఒక సీఐ పోలీస్ సిబ్బందితో గ్రామంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. శవ పంచానామాకు సహకరించాలని పోలీసులు కోరిన, న్యాయం జరిగే వరకూ శవ పంచనామా చేసేది లేదని గ్రామస్తులు పట్టుబట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. హత్య చేసిన వారిని వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బాన్సువాడ బిర్కూర్, నసురుల్లాబాద్ వివిధ ప్రాంతాల నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బాన్సువాడ సిఐ మురళి, నసురుల్లాబాద్ ఎస్ ఐ లావణ్య తెలిపారు.

TIMES OF VARTHA (03-01-24)f_times of varha main (13-2).qxd 1/3/2024 6:46 AM Page 6



## సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

### ముఖ్యమంత్రిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే...



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరినారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ సమస్యలు తీర్చడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు తెలిపారు.

## హత్యకు బాధ్యులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు : డీఎస్పీ



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో హత్యకు గురికాబడిన రాములు ఘటనలో బాధ్యులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని బాన్సువాడ డిఎస్పి జగన్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. నాచుపల్లి విచ్చేసిన డిఎస్పి మృతుడి మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేసి పారదర్శకమైన విచారణ చేపట్టి, ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షిస్తామన్నారు. అంతకుముందు మృతి కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతికి బాధ్యులైన వారిని అరెస్టు చేస్తేనే మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపిస్తామని భీష్మించుకొని కూర్చోవడంతో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. డిఎస్పి స్పష్టమైన హామీ ఇవ్వడంతో అందరి వెనక్కి తగ్గారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజ్, నందు పటేల్, బోయిని శంకర్, కాలేక్, బసవరాజు, విట్టల్, తదితరులు, పాల్గొన్నారు.

# కక్షపూరితంగా బదిలీ చేయడం సరైనది కాదు

టైమ్స్ ఆఫ్ వార్త -మందమర్రి



సిగరేణి కార్మిక సమస్యలపై నిస్వార్థంగా పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)లో చేరిన నాయకులను ఎన్నికల అనంతరం యాజమాన్యం, గెలిచిన సంఘం కక్షపూరితంగా వారిని బదిలీలు చేయడం సరైనది కాదని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగ రాజు గోపాల్ తెలిపారు. సిఐటియు నాయకుల కక్షపూరిత బదిలీలను వ్యతిరేకిస్తూ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం కేకే 5 గని పై అదేవిధంగా ఏరియా జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కేకే 5 గని మేనేజర్ భూ శంకరయ్య, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి ఎన్నికల్లో నిస్వార్థంగా కార్మికుల కోసం పోరాటాలు చేసే సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటేసి మూడవ స్థానంలో నిలిపిన కార్మికులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ లో చేరితే వెంటనే బదిలీలు చేయించడం లాంటి చర్యలు మానుకొని పారిశ్రామిక వివాదాలు తలెత్తకుండా యాజమాన్యం చూడాలని, అన్ని యూనియన్లను సమానంగా చూస్తూ, గెలిచిన యూనియన్ తో ఒప్పందాలు చేయించుకున్న, ప్రతిపక్ష యూనియన్లను సైతం చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని సూచించారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, ఏరియాలో పలు సమస్యలపై పోరాడుతున్న సిఐటియులో చేరిన వారిపై కక్షగట్టి బదిలీ చేయించే సంస్కృతి మానుకొని, కార్మిక సమస్యలపై యాజమాన్యంతో పోరాడాలని హితవు పలికారు. బదిలీల విషయంలో గెలిచిన సంఘాల పాత్ర లేకుంటే పోరాటంలో హెచ్ఎంఎస్, ఐఎన్టియుసి లు కలిసి వచ్చినప్పుడు, గనిపై అడిగితే కలిసి రాకుండా, దూర ఉండడం సరైన పద్ధతి కాదని, ఎవరికి అన్యాయం జరిగినా యూనియన్లు కలిసి యాజమాన్యంపై పోరాడకుండా, విడివిడిగా ఉండడం, ఐక్య పోరాటాల సంస్కృతిని దెబ్బతీసే విధంగా దూరంగా ఉండటం సరికాదన్నారు. కార్మికుల్లో సిఐటియు కు వస్తున్న ఆదరణ చూసి సహించలేక, సిఐటియు నిర్మాణాన్ని చెడగొట్టాలని చూడడం సరికాదని, ఇటువంటి చర్యలు చేస్తే సిఐటియు చూస్తూ ఉండదని తెలిపారు. ఏరియాలో రెండు విరుద్ధ భావాలు కలిగి, ఎన్నికల వరకు ఒక్కరిపై ఒకరు విమర్శలు చేసుకున్న యూనియన్లు కలిసి, ఒకరికొకరు మద్దతు తెలుపుకొని గెలిచిన విజయం అనైతికమని, దీనిని కార్మికులు హర్షించడం లేదన్నారు.

యాజమాన్యం సైతం గెలిచిన నాయకులు మస్టర్లు పడి, బయట తిరుగుతుంటే, చూసి చూడనట్టు వదిలేయకుండా, అలా తిరిగే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఖచ్చితంగా కార్మికులం దరూ పనిచేసేలా చూడాలని డిమాండ్ చేశారు. అలా చూడకు ండా గెలిచిన సంఘాలకు యాజమాన్యం కొమ్ము కాయడం సరికాదని, ఈ పద్ధతి ఇదేవిధంగా కొనసాగితే సంస్థ కు ఆర్థికంగా నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. యాజమా న్యం వాటిపై దృష్టి పెట్టి, మాస్టార్లు బయట తిరిగే నాయకుల చేత పనిచేసేలా చూడాలని డిమాండ్ చేశారు. పదోన్నతులు ఆపి, జూనియర్ల పేరుతో బదిలీలు చేస్తూ, వేధింపులకు పాల్పడ టం మానుకోవాలని హితవు పలికారు. కక్షపూరిత బదిలీలు చేసే సంస్కృతిని మానుకొని, కార్మిక సమస్యలపై యాజమాన్యం పై పోరాడాలని సూచించారు. సిఐటియు పోరాటానికి హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు మిట్ట సూర్యనారాయణ లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఆర్జి 2 అధ్యక్షుడు ప్రవీణ్, ఆర్గనైజర్ రమేష్, కుమార్, కేకే 5 గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, నాయకులు సిద్ధాంత్, బేతి భరత్, బుద్ధ సురేష్, మహమ్మద్ ఆరిఫ్, నాగవల్లి శ్రీధర్, డి సురేష్, శివ, చైతన్య రెడ్డి, కలవల శ్రీనివాస్ కోడిమల్ల శ్రీనివాస్, వంశీ, ఆదర్శ్, డి సురేష్,జోరుక వెంకటేష్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ సిబ్బంది, గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్లలో మట్కా ఆటల సేకరణ

### అధికారులు రంగంలో దిగడంతో మొబైల్ ఫోన్లో నడుస్తున్న నంబర్ల మాయాజాలం...

### మహారాష్ట్ర ప్రాంతమైన బిలోలి లోని మట్కా బుక్కీలు ఈ పట్టణంలోని మట్కా నిర్వాహకుల ఆటను తీసుకుంటారట..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ కేంద్రానికి సమీపంలో ఉన్న బోధన్ పట్టణం ప్రాంతంలో, బోధన్ సరిహద్దు ప్రాంతంలో మట్కా జోరుగా కొనసాగుతుందట. ఈ మధ్య కాలం లో మట్కా నిర్వాహకుల పై పోలీస్ అధికారులు దాడి చేయడం జరిగింది. బహిరంగంగా మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు చెప్పడం తో మట్కా నిర్వాహకులు మొబైల్ ఫోన్ లో వాట్సాప్ ద్వారా మట్కా నెంబర్ లను తీసుకుంటున్నారట, ఫోన్ పే ల ద్వారా డబ్బులు పంపించి వాట్సాప్ లో సింగిల్, జోడి, పాన పేరిట నెంబర్ లు పంపిస్తారట సింగల్ అంటే ఒక నెంబర్ మీద 100 రూపాయలు పెట్టి గెలిస్తే 900 వందరూపాయలు ఇస్తారట, అదే జోడి కి 100 రూపాయలు పెట్టి గెలిస్తే 8000 వేల రూపాయలు ఇస్తారట, మరి పాన పెట్టి గెలిస్తే ఊహించని విధంగా డబ్బులు ఇస్తారట. కొన్ని వేల నంబర్ల నుండి ఒకటి రెండు మూడు నెంబర్లు గెస్ చేస్తే తక్కువ డబ్బులకు ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశ పెడుతూ మట్కా నిర్వాహకులు ప్రజలతో చెలగాటం ఆడుతున్నారు. ఒక్కో మట్కా నిర్వాహకుడి సంపాదన రోజుకు పదివేల నుండి 30 వేల రూపాయలు ఉంటుందట.మరి రోజుకు పదివేలు అంటే ఇన్ని సంవత్సరాలుగా సంపాదించిన డబ్బులకు ఏ విధంగా లెక్క పెడతారు. బహిరంగంగా మటక నిర్వహిస్తున్నారని అధికారులు దాడులు నిర్వహిస్తే మొబైల్ ఫోన్లలో వాట్సాప్ ల ద్వారా మట్కా తీసుకుంటున్నా వారిపై సైబర్ క్రైమ్ అధికారులు ఉక్కు పాదం మోపుతారా. బోధన్ పట్టణంలోని రంజల్ బేస్, ఆచంపల్లి శక్కర్ నగర్, చేపల మార్కెట్ ఏరియాలో జోరుగా మట్కా నిర్వాహకులు నిలబడి ఆటలు సైతం తీసుకుంటున్నారానే మాటలు పుకార్లు గా వినపడుతున్నాయి . మధ్యాహ్నం ఒకటి గంట నుండి టైం బజార్ అనే ఆటతో మొదలు రాత్రి 9 గంటలకు మెయిన్ ముంబై అనే ఆటతో ఈ మట్కా ముగుస్తుందట. ఈ విధంగా ప్రజలతో చెలగాటమాడుతున్న మటక నిర్మాకులపై సంబంధిత శాఖ అధికారులు వాళ్ల ఫోన్ నెంబర్లను సేకరించి వాళ్ళ నంబర్ల ను ట్రాక్ చేయాలని ట్రాక్ చేసి మట్కా నడిపిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని సమాజంలో ఇలాంటి ఆటలు నడుస్తే ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతాయని కొందరు స్థానిక ప్రజలు తమ గోడును వినిపించుకుంటున్నారు.

# పూల బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా పూల బొకేలకు బదులుగా నోటు పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపిని జిల్లా అధికారులను అభినందిస్తూ వాటిని వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు అందజేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుదుటలో అధికారుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు కూడా సజావుగా నిర్వహించుటకు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. అదేవిధంగా నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో మరింత పురోభివృద్ధి సాధించుదుటలో తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. అర్హులైన పేదలకు అభయ హస్తం ఆరు గ్యారంటీలు అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, తమ శాఖల అమలుపరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయికి చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు మరింత విస్తరించడానికి సంస్థలో ప్రతి అధికారి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రక్తనిధి కొరత వాళ్ళ చాలా ఇబ్బంది పడవలసి వస్తున్నదని, గర్భిణీ స్త్రీలు, ప్రమాదాల బారిన పడుతున్న వారికి సుమారు నెలకు వంద యూనిట్లకు పైగా రక్తం అవసరమవుతున్నదని అన్నారు. రక్తదానం చేస్తే మరో ప్రాణాన్ని కాపాడవచ్చుని, వివిధ శాఖల ఉద్యోగులు ప్రతి నెల రక్తదానం చేసేలా క్యాలెండర్ రూపొందించుటకు త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు సాయన్న, సాయ గౌడ్, రాజా రామ్, యాదవ్, భాగ్యలక్ష్మి, దయానంద్, సాయిబాబ, సింహ రావు, సురేందర్ కుమార్, బావయ్య, రాజు, శ్రీధర్, మల్లికార్జున్ బాబు, శ్రీనివాస్, భార్గవ్, వరదా రెడ్డి, దామోదర్ రెడ్డి, రాజన్న, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాటరాయల్లు అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త బిబిపేట కామారెడ్డి

జిల్లాలోని బిబిపేట మండల కేంద్రం పరిధిలో సరియైన సమాచారం మేరకు ఐదుగురు పేకాటరాయల్లను అరెస్టు చేసినట్లు బిబిపేట ఎస్సై అనిల్ మంగళవారం తెలిపారు. వారి వద్ద పదివేల రెండు వందల నాలపై రూపాయలను స్వాధీ నం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిబిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసిన కలెక్టర్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగ విద్యార్థుల మధ్య జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు స్నేహ సొసైటీ నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ పి. ఆదిరెడ్డి, నగర మేయర్ దండు నీతు కిరణ్ సైతం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పథకాలపై అవగాహన కల్పించాలి



### అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి....

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయాస్తం పేరిట ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు అధికారులు పథకాలపై అవగాహన కల్పించి వాటికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి సూచించారు.ఈమేరకు సోమవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్, బ్రాహ్మణపల్లి,గ్రామలాల్లో నిర్వహించిన ప్రజాపాలన సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అర్హులైన పేదలందరూ ఐదు పథకాలకు ప్రజా పాలన సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.దర ఖాస్తుల స్వీకరణ ఏ విధముగా ఉందొ పరిశీలించడం జరిగిందని అన్నారు.దరఖాస్తు దారుల ప్రాతిపదికన కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని, దర ఖాస్తులు ఏవిధంగా తీసుకొంటున్నారో,వాటికి రసీదులు ఇస్తున్నారో లేదో పరిశీలించడం జరిగిందని అన్నారు.ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరణ చేయాలని సూచించడం జరిగిందని అన్నారు.ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతీ ఒక్కరి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్వో మోతిసింగ్,ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, ఎంఈఓ రామారావు,ఉపసర్పంచ్ విజయ్‌కుమార్,సెక్రటరీలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఏరియా జిఎం మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్‌తో సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, వారితో సమావేశం అయ్యారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహుకరించారు. అనంతరం ఏరియాలోని కేకే ఓసిపి కి సంబంధించిన భూ సమస్యలపై చర్చించగా, కలెక్టర్ సమస్య సత్వర పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే వివేక్‌ను సన్మానించిన పట్టణ గౌడ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణానికి విచ్చేసిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్, గడ్డం వివేక్ వెంకటస్వామిని పట్టణ గౌడ సంఘం నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, గౌడ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దూలం కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేష్, నాయకులు కత్తి నర్సాగౌడ్, సుదగోని రవీందర్, గొడిశెల శంకర్, భాస్కర్, దూలం రవీందర్, రాజయ్య, సొర్ల వెంకాగౌడ్, రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాందాపూర్‌లో నూతన పాఠశాలను నిర్మిస్తా

### ప్రముఖ పారిశ్రామక వేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం మాందాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రముఖ వ్యాపారవేత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి పాఠశాలకు కావలసిన మౌళిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తానని ఆయన గ్రామస్తులకు తెలిపారు. తక్షణమే పనులు ప్రారంభిస్తానని ఉపాధ్యాయ బృందానికి, గ్రామ పెద్దలకు, ప్రజలకు మాట ఇచ్చారు. తమ గ్రామంలో పాఠశాల నిర్మాణానికి, మౌళిక సదుపాయాలు కల్పించడానికి ముందుకు వచ్చిన తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమకొండ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, గ్రామ సర్పంచ్ అల్వాల రేవతి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, చింతకుంట రాకేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాత సత్యనారాయణ, రంజిత్ రెడ్డి, రాజు, నరసింహులు, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీపీకి శుభాకాంక్షలు తెలిపిన రోటరీ క్లబ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు రామకృష్ణ, క్లబ్ ప్రతినిధులు దర్శన్ సింగ్ సాఖీ, ధన్పాల్ శ్రీనివాస్, వి. శ్రీనివాసరావు నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్ ను మర్యాదగాపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రస్మా వైరా డివిజన్ అధ్యక్షుడిగా బోడేపూడి కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



వైరా డివిజన్ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) అధ్యక్షుడిగా చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడే పూడి కిరణ్ ఎంపికయ్యారు. ఈ సమావేశానికి వైరా డివిజన్ పరిధిలోని చింతకాని, బోనకల్, వైరా, తల్లాడ, కొనిజర్ల , ఏన్కూర్ మండలాల్లోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మా నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంకు చెందిన బోడెపుడి కిరణ్, కార్యదర్శిగా తనికెళ్ల మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ జోనబోయిన నరసింహారావు, కోశాధికారిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు.

## దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - బీబీపేట కామారెడ్డి



జిల్లాలోని బిబిపేట మండలం యాడారం గ్రామ శివారులో తేదీ 28 -12- 2023 రోజు రాత్రి సమయంలో డైరీ ఫామ్ లో దొంగతనం జరిగింది. సరియైన సమాచారం మేరకు మంగళవారం రోజు పర్వతం రాజరత్నం తండ్రి నరసయ్య గ్రామం దుబ్బాక అనే వ్యక్తిని బిబిపేట పెద్దమ్మ గుడి సమీపంలో వాహనాల తనిఖీల్లో భాగంగా అరెస్టు చేసి, దొంగతనం చేసిన సొత్తునూ రికవరి చేసి, కోర్టుకు హాజరుపరిచారు. ఈ కార్యక్రమంలో బిబిపేట ఎస్సై అనిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాచుపల్లి లో సాదుల రాములు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలో డిసెంబర్ 31 రాత్రి వేడుకల్లో టిఆర్ఎస్ నాయకుల దాడితో మృతి చెందిన సాదుల రాములు కుటుంబాన్ని మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. సంఘటన గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదుల రాములు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టమైన హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. సంఘటనపై సమగ్ర స్థాయిలో విచారణ చేపట్టి దోషులను కట్నంగా శిక్షిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుల గుండా యిజాన్ని సహించేది లేదని, కూకటి వేళ్ళతో పీకలించి వేస్తామని తెలిపారు. సమ్మతి అధికారులతో, నాయకులతో మాట్లాడి దర్యాప్తు వేగవంతం చేసి శాఖ పరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టి సాధువరాముల కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున లక్ష రూపాయల చెక్కును అందించడానికి కృషి చేస్తామన్నారు. బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి తనవంతుగా లక్ష రూపాయల నగదును సాదుల రాముల కుటుంబానికి అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అన్యాయం జరిగితే సహించమని, తగిన రైతుల బుద్ధి చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్, స్థానిక నాయకులు బసవరాజ్, నందు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల ముందు వాహనదారుల క్యూ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పలు పెట్రోల్ బంకుల్లోనో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. దీంతో స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు క్యూకట్టారు. బోధన్ నియోజకవర్గంలో చాలాచోట్ల పెట్రోల్ బంకులు క్లోజ్ చేశారు. పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో స్టాక్ ఉన్న బంకుల ఎదుట వాహనదారులు బారులు తీరారు. పలుగ్రామాల్లో సైతం పెట్రోల్, డీజిల్ కోసం రైతులు,వాహనదారులు క్యాన్లతో క్యూకట్టారు. వ్యవసాయ సీజన్ కావడంతో పెట్రోల్,డీజిల్ లేక పనులు ఆగిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, పెట్రోల్ ట్యాంకర్ యాజమానుల సమ్మె కారణంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడినట్లు తెలుస్తోంది. కమిషన్ పెంచాలంటూ నేటి నుండి యజమానులు సమ్మెకు పిలుపునిచ్చారు. దీంతో మరో రెండు, మూడు రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## క్యాలెండర్ పంపిణీ మరిచిన యాజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి




సింగరేణి కార్మికులకు యాజమాన్యం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పంపిణీ చేసే 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ల పంపిణీని యాజమాన్యం మరిచిందానే అనుమానాలు కార్మిక వర్గం నుండి తలెత్తుతున్నాయి. గతంలో ప్రతి సంవత్సరం కార్మికులకు నూతన క్యాలెండర్ ను పంపిణీ చేయగా, కార్మికులు దానిని ఒక సెంటిమెంట్ గా భావించేవారు. కానీ ప్రస్తుతం యాజమాన్యం ఆ ఊసే ఎత్తకుండా కనీసం నేడు క్యాలెండర్ ఆవిష్కరణ సైతం చేయకపోవడంతో అసలు ఈ సంవత్సరం క్యాలెండర్ ఇస్తారా, ఇవ్వరా అని సందిగ్ధం కార్మికుల్లో నెలకొంది. గతంలో కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండు, మూడు సంవత్సరాలు యాజమాన్యం కార్మికులకు నూతన క్యాలెండర్ లను పంపిణీ చేయడం మానేసింది. అనంతరం అనేక ఆరోపణల నేపథ్యంలో యాజమాన్యం కార్మికులకు గత సంవత్సరం 2023లో క్యాలెండర్ ను అందించగా మరల ఈ సంవత్సరం 2024లో క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో క్యాలెండర్ ఇస్తారా ఇవ్వరా అని అనుమానం కార్మికులలో నెలకొంది. సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడమే క్యాలెండర్ పంపిణీ అందించడం లేదని పలు కార్మిక సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై గెలిచిన సంఘాలు, సింగరేణి యాజమాన్యం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



జిల్లా కలెక్టర్ జితేష్ పాటిలను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. అమలు చేస్తున్న ఆర్ గ్యారంటీ పథకాలు పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ అన్నారు.

## బస్వాపూర్‌లో జరిగిన ప్రజా పాలన సదస్సులో పాల్గొన్న కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



పేదలందరికీ గారంటీ పథకాలు అందిస్తున్నట్లు కలెక్టర్ జీతేష్ పాటిల్ చెప్పారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల దరఖాస్తులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డిలో పెద్ద చెరువు నుండి సాగునీటిని విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని పెద్ద చెరువు ద్వారా సాగునీటిని విడుదల చేశారు. చెరువు పరిధిలోగల పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో రైతులు సాగుచేసిన వరి పంటలకు నీటిని ప్రజాపతినిధులు తూముద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా చెరువు వద్దకు ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఆయా గ్రామ ల సర్పంచులు లక్ష్మి రాజలింగం. చంద్రకళ మాధవరెడ్డి. రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మందలింగం. సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్. ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయ గౌడ్. మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎల్లం రెడ్డి. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాకలి స్వామి. బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పంగ సంజీవరెడ్డి. గ్రామ కాంగ్రెస్ నాయకులు వడ్ల శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాగా రెడ్డి. బిజెపి నాయకులు ఆకుల స్వామి. ఏరువా ధనరాజ్. నట్ట లింగం. రామస్వామి. లస్కర్ పుష్ప. రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలకు విశేష స్పందన

### ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో భాగంగా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ప్రజాప్రాలన గ్రామసభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. మంగళవారం మండల పరిధిలోని చంద్రుగొండ, తిప్పనపల్లి, తుంగారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని తమ దరఖాస్తును అధికారులకు అందజేస్తున్నారు. గ్రామసభల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అలాగే మంచినీరు, టెంట్లు, కుర్చీలు, ఏర్పాటు చేసారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామసభల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు చేసారు. గ్రామ సభలను తహశీల్దార్ మహ్మద్ సాదియా సుల్తానా, ఎంపీడీవో జి రేవతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ,విద్యుత్ ఏఈ ఎంఎల్ నరసింహారావు, ఏపీఎం సంతోష్, పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించి యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వన్నీ పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజేశ్వర్ మాట్లాడుతూ యూనివర్సిటీకి ఇంచార్జి వీసీ ఇప్పటి వరకు యూనివర్సిటీకి రాలేదని, రెగ్యులర్ వీసీ లేనందున యూనివర్సిటీలో సమస్యలు పేరుకుపోయాయన్నారు. ప్రధానంగా గర్ల్స్ కి మరొక హాస్టల్, హెల్త్ కేర్ సమస్యలు, స్పోర్ట్స్ సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ యం సీట్లను భర్తీ చేసేందుకు యూనివర్సిటీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పెంచిన పరీక్ష ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రవీందర్, అక్షయ్, మోహిత్, హన్మాండ్లు, రాకేష్, అఖిల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
03-01-2024


# ఘనంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**పగిడోజు,వెలకుర్తి పర్యవేక్షణలో పడకంటి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఎల్బీనగర్ డివిజన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సంఘం గౌరవ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ప్రచార కార్యదర్శి వెలకుర్తి చంద్ర శేఖరా చారి పర్యవేక్షణలో, ఎల్బీనగర్ డివిజన్ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు పడకంటి వెంకటాచారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ డివిజన్ సంఘం కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గం పెద్దలు సంఘం కార్యవర్గ సభ్యులతో కలసి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు పగిడోజు వెంకటేశ్వర చారి,వెలకుర్తి చంద్రశేఖర చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ మనుమయ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎల్బీనగర్ డివిజన్ మనుమయ సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రతి నూతన సంవత్సరం సందర్భంగా సంఘం కమిటీ సభ్యులందరూ ఏకతాటి పైకి వచ్చి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరుపుకోవడం హర్షణీయమన్నారు. సంఘంలోని సభ్యులందరం కుటుంబ సభ్యుల వలె కలిసిమెలిసి ఉంటూ ముందుకు సాగాలన్నారు. సంఘంలోని ఏ సభ్యునికి ఏ సమస్య వచ్చినా సంఘం అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వంగర శ్రీనివాసచారి,ప్రచార కార్యదర్శి గుంటోజు మత్స్యగిరి చారి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లోజు శ్రీనివాస చారి, సీనియర్ నాయకులు అందోజు దయానంద్ చారి,కోశాధికారి కొప్పోజు నాగ చారి, సలహాదారులు కొల్లేటి వెంకటాచారి, పోలోజు రాజ రత్నాచారి,ఎర్రోజు మల్లాచారి, మురుముళ్ల బ్రహ్మచారి,మేడోజూ రామరాజు చారి,కాశీ మునింజుల చారి, ఎర్రబెల్లి సదానంద చారి,దొంతజు శివ నారాయణ చారి, నర్సింగోజు శ్రీనివాసాచారి, రాయబండి భూషణ చారి, ఉప్పోజు సుధీర్ చారి, కాసోజు నరేష్ చారి, మురుముల్ల ఓనాల చారి,మంచోజు రామాచారి, వినుకొండ శ్రవణ చారి తదితరులు పాల్గొన్నారు.

# జీవీర్‌కు శుభాకాంక్షలు తెలియ జేసిన కాంగ్రెస్ (కేకేసీ) చైర్మన్ కౌశల్ సమీర్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నూతన సంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు జీవీర్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ కాంఘూరీ కర్మాచారి కాంగ్రెస్ (కేకేసీ )చైర్మన్ కౌశల్ సమీర్, కాంఘూరీ కర్మచారి కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ కొండల్ రెడ్డి,భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు ఎర్రవెల్లి రాములు,జెనరల్ సెక్రటరీ రుద్రాక్ష మల్లేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మహిళా జాయింట్ సెక్రటరీ ఎండీ మైనా, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం, సేవాలో పాల్గొన్న బిఆర్ఎస్ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లినియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలకు అనుగుణంగా, కెపిహెచ్బి డివిజన్ వార్డ్ ఆఫీసులో, అభయ హస్తం, సేవా కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ ఎస్ ,పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి మహిళా ,నాయకురాలు కృష్ణకుమారి సుకన్య, సంగీత,తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్పీ క్యాంప్‌లో ఎన్నారై సహకారంతో గణిత ప్రయోగశాల ఏర్పాటు..

**త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం..**

**గ్రామస్తుల హర్షం..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





గణిత ప్రయోగశాల విద్యార్థులకు ప్రయోగాత్మక వాతావరణాన్ని అందిస్తుంది కాబట్టి అది ముఖ్యమైనది. ఇది సైద్ధాంతిక జ్ఞానాన్ని బలోపేతం చేయడంలో, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించడంతో పాటు సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ల్యాబ్ విద్యార్థులు వాస్తవ- ప్రపంచ అనువర్తనాలను చూడటానికి,సాంప్రదాయ తరగతి గది పద్ధతులకు మించి వారి అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి అనుమతించడం ద్వారా గణిత సూత్రాల పైలోతైన అవగాహనను ప్రోత్సహిస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో జడ్పీ హైస్కూల్లో ఓదాత సుమారు 80వేల రూపాయలతో గణిత ప్రయోగశాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి అన్నీ సమకూర్చాడు. బోధన్ మండలంలోని భూలక్ష్మి క్యాంప్ గ్రామానికి చెందిన ఎదమకంటి కృష్ణారెడ్డి అనే యువకుడు ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో జడ్పీ హైస్కూల్లో చదువుకున్నాడు. ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డాడు. తాను చదివిన పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనతో స్థానిక పాఠశాల టీచర్లను వివరాలు అడగడంతో విన్నూత్నముగా ఉండే విధంగా గణిత ప్రయోగ శాల ఏర్పాటు చేయాలని సూచించారు. అడిగిందే తడవుగా కృష్ణా రెడ్డి 80వేల రూపాయలతో గణిత ప్రయోగశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా నిర్మించిన పాఠశాల అదనపు గదులలో ఓ తరగతి గదిని ప్రత్యేకంగా రంగులతో అలంకరించారు. గణితనికి సంబంధించిన వివిధ చాట్లను వేయించారు. ప్రయోగశాలకు సంబంధించిన అన్ని ఉపకరణాలు సమకూర్చారు. ఎక్కడా లేని విధంగా ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఓపూర్వపు విద్యార్థి తాను చదివిన పాఠశాలకు ఎంతో కొంత మేరకు సహాయం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే గణిత ల్యాబ్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి చేతుల మీదుగా ప్రారబించనున్నట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. సైన్స్ ల్యాబ్ లు ప్రతీ పాఠశాలలో కనబడతాయి, కానీ ఎక్కడా లేని విధముగా మాథ్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం పట్ల అటు విద్యార్థులు,ఇటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# "హిట్ అండ్ రన్" నూతన జీఓను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి..

**లేనిపక్షంలో ఎన్ని రోజులైనా సమ్మె కు దిగుతాం..**

**-బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పటాన్ చెరువు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నూతన జీవో ప్రకటించిన సందర్భంగా హిట్ అండ్ రన్ కేసులో ఏడు లక్షల జరిమానా పదేళ్ల జైలుశిక్ష అని జీవో రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ చౌరస్తాలో లారీ, డీసీఎం, ట్రక్కు, టాక్సీ, బస్సు డ్రైవర్ లతో కలిసి ధర్నా చేపట్టారు... అనంతరం రవిసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జీవో ను రద్దు చేయాలని లేనిపక్షంలో ఎన్ని రోజులైనా సమ్మెకు కూర్చుంటామని కార్మిక డ్రైవర్ల పక్షాన కార్మిక నాయకుడు రవిసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు....

# జగత్గిరి గుట్ట డివిజన్ రింగ్ బస్తీలో రోడ్లను బాగుచేయాలి

**విద్యార్థులు పాదచారులు వాహనదారులు గుంతల వల్ల ఇబ్బందులు పడుతున్నారు...**

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జాగత్గిరిగుట్ట డివిజన్లోని రింగ్ బస్తీలో ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న రోడ్డును మూడు నెలల క్రితం తవ్వి అలాగే వదిలివెయ్యడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రోడ్ల ను వేయ్యాలని కోరుతూ నేడు సీపీఐ మక్దుం నగర్ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు హడావుడిగా కొత్త రోడ్లు వేస్తామని చెప్పి ఉన్న రోడ్లను తవ్వి నెలలు గడుస్తున్నా వేయకుండా ఉండటం వల్ల స్థానికులు పాదచారులు,వాహనాలు నడిపే వారు గుంతల వల్ల దెబ్బలు కూడా తగిలాయని, అధికారులు రేపు మాపు అంటూ కాలం వెళ్ళదిస్తున్నారే కానీ రోడ్డు వెయ్యడం లేదని అన్నారు. ఇప్పటికైనా వేయ్యాలని లేకపోతే స్థానిక ప్రజలను కూడగట్టి మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా మునిసిపల్ అధ్యక్షుడు రాములు, కోశాధికారి సదానంద,శాఖ కార్యదర్శి సుధాకర్,స్థానికులు కరణ్ సింగ్,చంద్ర,ఖాదర్, మహేందర్, మున్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

# సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన చిలుక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డిని సోమవారం సచివా లయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి అర్హులైన నిరుపేదలందరికీ పథకాల ప్రతిఫలాలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం చేకూరుతుందని నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందని,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కూకట్పల్లి లో జరుగుతున్న విషయాలను బండి రమేష్ ని అడిగి తెలుసుకున్నారు. కూకట్పల్లి నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి రమేష్ కి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు పూర్తిగా అందే విధంగా చూడాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు....

# కేటాయింపులు పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర సమగ్ర ప్రగతి, అభివృద్ధి అంశాలు, విధాన కార్యక్రమాలు, సహకారంపై నీతిఆయోగ్‌తో బృందంతో రాష్ట్ర ప్రభు త్వం చర్చలు జరిపింది. డా.బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ బేరి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంగళవారం సమావేశమయ్యింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సం బంధించి వారివురు చర్చించారు. సహకార సమైక్యవాదం, అభివృద్ధి ప్రాధాన్యతలు, వనరుల కేటాయింపుల గురించి నీతి ఆయోగ్ బృందం ముఖ్యమంత్రిల మధ్య చర్చకు వచ్చాయి. సమర్థవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కో-ఆపరేటివ్ ఫెడరలిజం ప్రాముఖ్యతను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కరించడానికి కలిసి పనిచేయడానికి ఇరువురు అంగీకరించారు. రాష్ట్రాభివృద్ధి, కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతలను, రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీతి ఆయోగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగా సహకారమందిస్తామని నీతి అయోగ్ ప్రతినిధి బృందం హామీ ఇచ్చింది. కేంద్రం నుంచి అందాల్సిన న్యాయమైన కేటాయింపులు, వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికిచ్చే నిధులు, వనరుల మం జూరు గురించి చర్చించారు. 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలని, ఆరోగ్యం, విద్యలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల నిధుల విడుదల గురించి చర్చించారు. వినూత్న పాలనా పద్ధతులు, వి జయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకోవాలని ఇరువురు అంగీకరించారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతులను అవలంభించాలని సిఎం నీతి ఆయోగ్‌కు సూచించారు.

TIMES OF VARTHA (03-01-24)f_times of varha main (13-2).qxd 1/3/2024 6:47 AM Page 9



## రైతులకు పేదలకు న్యాయం చేయాలని కోరిన తంగళ్ళపల్లి

**యాదాద్రి జిల్లా కలెక్టర్‌ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తంగళ్ళపల్లి రవికుమార్.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



నూతన సంవత్సరం సందర్భంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జెండే గే తో కలిసి పూల బోక్యా ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో పాటు రైతులకు న్యాయం చేయాలని కోరారు. అంతేగాక ప్రజాపాలన ను విజయవంతం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం అదనపు జిల్లా కలెక్టర్ ( రెవెన్యూ) భాస్కర్ భాస్కర్ రావు కదా భాస్కర్ రావు, అదనపు జిల్లా కలెక్టర్ పంచాయత్ రాజ్ వీరారెడ్డి గార్లకు పూల బూక్యాలను అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,నానం కృష్ణ, చిందం కిష్టయ్య, గంగినేని హరిబాబు, పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్.,**

**సైబరాబాద్ లిమిట్స్ లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా జిరో యాక్సిడెంట్ డే గా నిలిచింది : సీపీ అవినాష్ మహంతి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., నేడు సైబరాబాద్ పోలీసు సిబ్బందితో కలిసి సైబరాబాద్ పోలీసు కమీషనేంట్ ఆవరణ లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల్లో సైబరాబాద్ లిమిట్స్ లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా జిరో యాక్సిడెంట్ డేగా నిలిచిందన్నారు.మానవ వనరులు, ఇతర వనరులను పూర్తి స్థాయిలో ప్రజా సేవకు ఉపయోగించాలన్నారు. ఉద్యోగులు తాము నిర్వర్తిస్తున్న విధుల పట్ల పూర్తి నిబద్ధత, అంకిత భావం కలిగి ఉండాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఎస్పి ర్యాంక్ అధికారి వరకు అందరూ తమ విధుల ప్రాముఖ్యతను గుర్తించి శ్రద్ధ, అంకిత భావంతో పని చేయాలన్నారు.ఈ వేడుకల్లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ నారాయణ్ నాయక్, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ శబరీష్, ఐపీఎస్., డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్., మాదాపూర్ ఏడీసీపీ నంద్యాల నరసింహ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సిఎస్‌డబ్ల్యు ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు 1,99,053 దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభల్లో నాల్గవ రోజు 70,460 స్వీకరించడం జరిగిందని నేటి వరకు జిల్లాలో 1,99,053 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు మంగళవారం గ్రామపంచాయితీ స్థాయిలో 87 గ్రామ సభలు మున్సిపాలిటీ స్థాయిలో 18 గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు.

## రాయదుర్గం-ఎయిర్‌పోర్ట్ మెట్రో ఆపండి

(మొదటి పేజీ తరువాయి)..



ఒఆర్ఆర్ అందుబాటులో ఉన్నందున గత ప్రభుత్వం రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు తలపెట్టిన 31 కిలోమీటర్ల మేర మెట్రో (రూ.6,250 కోట్లు)ను పక్కన పెట్టేయాలని తెలిపారు. దానికి బదులుగా ఎంజీబీఎస్ నుంచి పాతనగరం మీదుగా, అదే విధంగా ఎల్‌బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో కనెక్టివిటీ ఇచ్చే దానిపై దృష్టి సారించాలని కోరారు. అదే విధంగా నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్.బీ.నగర్ మెట్రో స్టేషన్‌కు విస్తరించటం ద్వారా 5 కిలోమీటర్ల గ్యాప్‌ను పూరించాలన్నారు. లక్ష్మీగూడ-జల్ పల్లి -మామిడిపల్లి మధ్య కొత్త మెట్రో మార్గానికి ఉన్న అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. మెట్రోకు కేటాయించేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రితో పాటు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్‌ను ఆదేశించారు. సమావేశంలో వచ్చిన అంశాల ఆధారంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ కోసం లేఖను సిద్ధం చేయాలని హెచ్ఎండీఏ కమిషనర్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీలను ఆదేశించారు. ఎయిర్ పోర్ట్ ఏరియా నుంచి కందుకూరుకు మెట్రో రైల్ కనెక్టివిటీ ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలనీ, అదే విధంగా మెట్రో మూడో దశలో జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి శామీర్ పేట్, పారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి కండ్లకోయ లేదా మేడ్చల్ వరకు కవర్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ఇంటలిజెన్స్ ఐజీ బి.శివ్‌ధర్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి షానవాజ్ ఖాసీం పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంతో ట్రక్ డ్రైవర్ల మెరుపుసమ్మె

**వాహనదారులతో క్రిక్కిరిసిపోతున్న పెట్రోల్ బంకులు..**

**నో స్టాక్ బోర్డులతో బెంబేలెత్తిస్తున్న పెట్రోల్ బంకుల యజమానులు..**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి







కేంద్ర ప్రభుత్వం న్యాయ సహిత చట్టంలో సవరణలు చేస్తూ కొత్త చట్టం ఫలితంగా దేశవ్యాప్తంగా ఇంధనాలు సరఫరా చేసే ట్రక్ డ్రైవర్లు సమ్మెకు దిగడంతో పెట్రోల్ బంకుల వద్ద అన్ని రకాల వాహనదారులు కోసం భారీ తీశారు. ద్విచక్ర వాహన దారులు, ఫోర్ వీలర్,డీసీఎంలు,లారీలు ఇంధ్రం కోసం పెట్రోల్ బంకుల ముందు బారులు తీసి గొడవలకు దిగుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిన కొత్త చట్టంలో భారీ వాహనదారులు హిట్ అండ్ రన్ చేసి పారిపోతే 15 లక్షల జరిమానా ఐదు సంవత్సరాల శిక్ష ను సవరిస్తూ చేసిన చట్టంతో భారీ ట్రక్ డ్రైవర్లు బంబేలుతున్నారు. దేశవ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ రాజేష్ స్టాక్ పాయింట్ల నుండి ట్యాంకర్ల ద్వారా పెట్రోల్ బంకులకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఒక్కసారిగా ట్యాంకర్ ట్రక్ డ్రైవర్లు సమ్మెకు పిలుపు ఇవ్వడంతో పెట్రోల్ బంక్ యజమాల్లో వారి దగ్గర ఉన్న పెట్రోల్‌ను చేయించుకొని నో స్టాక్ బోర్డులను ప్రదర్శిస్తున్నారు. వంట గ్యాస్ సర్ ఫరా చేసే గ్యాస్ ట్యాంకర్లు కూడా సమ్మెలో పాల్గొనడంతో కొరత ఏర్పడే అవకాశం మెండుగా ఉన్నాయి. పెట్రోల్ బంకుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,ఇందనం సరఫరా చేసే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, రిలయన్స్ సంస్థలు సత్రా చర్యలు చేపట్టకపోతే ఇంధనం కొరత ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలన్ని పైపైకి పోయే అవకాశం కనిపిస్తుంది. ఆస్పత్రులలో అత్యవసర వాహనాలకు కూడా ఇంధనం దొరక కపోతే రోగుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఆయా ప్రభుత్వాలు ట్రక్ డ్రైవర్ల సమ్మెను విరమింప చేయకపోతే పరిస్థితులు చేజారి పేదల జీవన విధానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయా జిల్లా కలెక్టర్లు అత్యవసర సర్వీసుల కోసం ప్రతి పెట్రోల్ బంక్ లో 2000 లీటర్ల డీజిల్ పెట్రోల్ రిజర్వ చేసి ఉంచే విధంగా జారీ చేయాలని ఆస్పత్రిలో యజమానులు డిమాండ్ చేస్తున్నారు .

# ప్రతి పేదింటికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు

**రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ప్రతి పేదింటికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలను అర్హత మేరకు అందిస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం, తిరుమలాయపాలెం మండల కేంద్రం, నేలకొండపల్లి మండలం మంగాపురం తాండ, కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సభలలో ముందస్తుగా ప్రజా పాలన కార్యక్రమం ఉద్దేశించి వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల వద్దకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం వచ్చి, దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు గంటలలోపే 6 గ్యారంటీలకు కేబినెట్ తో చట్టబద్ధత కల్పించినట్లు ఆయన అన్నారు. 48 గంటల లోపే ఇచ్చిన 6 గ్యారంటీలలో 2 గ్యారంటీలను అమలుపర్చినట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచామని ఆయన అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద మిగిలిన గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా తమ దరఖాస్తులు నమోదు చేయాలని, జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని ఆయన అన్నారు. రైతు భరోసా కార్యక్రమం క్రింద రైతులకు, వ్యవసాయ కూలీలకు అందించనున్న ఆర్థిక సహాయంకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ముందు వరుసలో అత్యంత నిరుపేదలకు పథకాల లబ్ది చేకూరుస్తామని ఆయన అన్నారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా మంచి పరిపాలన అందిస్తామని ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా అందరికి మంచి చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 347 గ్రామ పంచాయతీల్లో, 60 వార్డుల్లో 2 లక్షల 8 వేల 400 మంది కుటుంబాలకు గాను ఒక లక్షా 89 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు ముందస్తుగానే దరఖాస్తు ఫారాలు పూర్తి ఉచితంగా ఇంటి వద్దనే అందజేసినట్లు ఆయన అన్నారు. రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేయవచ్చన్నారు. రైతు భరోసా క్రింద కౌలు రైతులకు, పాస్ బుక్ లేని వారు దరఖాస్తు చేయవచ్చని, సందేహాలు ఉంటే కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ వింజం అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ట్రాన్స్ కో ఎస్ఇ సురేందర్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నయా సాల్ మే అక్రమంగా నడుస్తున్న దో నంబర్ దందా బందు కరో..

### అవినీతి చేయాలంటే వణుకు పుట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కొత్త సంవత్సరం వచ్చింది 2024 సంవత్సరంలోనైనా అక్రమ దందాలకు, అక్రమ రవాణాకు చెక్కు పెట్టే రోజులు వస్తాయా. ఎవరి రాజ్యమున్నప్పుడు వారే అక్రమ దందాలకు మద్దతు ఇస్తే రానున్న రోజుల్లో ప్రభుత్వ ఖజానాలో మిగిలాల్సింది శూన్యం మాత్రమే. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మరియు ఆ పార్టీకి సంబంధించిన నాయకులు ప్రత్యేక దృష్టి సారించి అధికారుల సాయంతో అక్రమ దందాల పైన అక్రమ రవాణాల పైన ఉక్కు పాదం మోపాలని, అక్రమంగా జరుగుతున్న పేకాట,ఇసుక, మొరం, మట్కా, గంజాయి సేవిస్తున్న యువకులను, గంజాయి అమ్ముతున్న వారిని పట్టుకోవాలని అవినీతి చేయాలంటే చేసే వాడికి వణుకు పుట్టాలని అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపుల పైన, ఇష్ట రాజ్యాంగ ఇటుక బట్టీల్లో అక్రమ కలప వినియోగిస్తున్న బట్టి యజమానుల పైన, పేద ప్రజల దగ్గర ఎవరైనా అధికారులు లంచం తీసుకుంటామంటే వారిపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలా చేస్తే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని స్థానిక స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

## సింగరేణి సిఎండి శ్రీధర్ బదిలీ

(మొదటి పేజీ తరువాయి)..

తెలిపారు. రాష్ట్ర విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలని సిఎం ఈ సందర్భంగా ఆదేశించగా తగినంత బొగ్గు రవాణాను ఎటువంటి కొరత లేకుండా చూస్తామని, అదే విధంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా 1200 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు నిరంతరాయంగా అందచేస్తామని, ఈ సందర్భంగా సిఎండి బలరామ్ సిఎంకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహాకారంతో ఒడిషా రాష్ట్రంలోని నైనీ బ్లాక్ నుంచి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తిని సాధిస్తామని తెలిపారు.అదే విధంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క, సిఎస్ శాంతకుమారి, సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో వైఎస్ఆర్‌టిపి విలీనం..

(మొదటి పేజీ తరువాయి)..

నిర్ణయించుకున్నామని, అందుకే తెలంగాణలో ఆ పార్టీకి మద్ధతిచ్చానని చెప్పా రు. తమ మద్ధతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 31 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి తాము పోటీ పెట్టకపోవడమే కారణ మన్నారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దలను కలిసేందుకు బుధవారం ఢిల్లీ వెళ్తున్నానని, రెండ్రోజుల్లో అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతానని షర్మిల అన్నారు. తన కుమారుడికి వివాహం నిశ్చయమైన సందర్భంగా వైఎస్సార్ ఆశీస్సులు తీసుకునేందుకు ఇడుపులపాయ వచ్చినట్లు వెల్లడించారు. షర్మిల కాంగ్రెస్ లో చేరుతున్నారన్న వార్తలపై వైవీ సుబ్బారెడ్డి స్పందన వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వస్తున్న వార్తలపై వైసిపి అగ్రనేత వైవి సుబ్బారెడ్డి స్పందించారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే వైపిపికి వచ్చే నష్టమేమీ లేదన్నారు. అసలు, షర్మిల కాంగ్రెస్‌లో చేరతారో, లేదో అని వ్యాఖ్యానించారు. తాను జగన్ తరఫున షర్మిల వద్దకు రాయబారం వెళ్లినట్టు కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇక, వైసిపి ఎంఎల్ఎలు షర్మిల వైపు అడుగులేస్తున్నట్టు జరుగు తున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. మంగళగిరి ఎంఎల్ఎ ఆర్కే షర్మిల వైపు వెళుతున్నాడని, మరికొందరు వ్యక్తిగత కారణా లతో పార్టీలు మారుతున్నారని వివరించారు. ఇక వైసిపిలో నియోజకవర్గ ఇంఛార్జీల మార్పు అంశంపైనా ఆయన స్పందించారు. పార్టీలో అందరికీ న్యాయం చేయలేమని అభిప్రాయపడ్డారు.